# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

47-యేసు సజీవుడైనాడు

(JESUS IS ALIVE)



సమర్పించినవారు

బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

**Bible Stories for Children to Read and Color**

47-యేసు సజీవుడైనాడు

(JESUS IS ALIVE)



# 47 - యేసు సజీవుడైనాడు (JESUS IS ALIVE)

యోహాను 20:11-18

చనిపోయిన యేసును జ్ఞాపకము చేసుకొంటూ మగ్ధలీనా మరియ సమాధి వెలుపల నిలబడి ఏడ్చుచున్నది. ఆమె ఏడ్చుచూ సమాధిలోనికి తొంగి చూడగా, యేసు శరీరమును ఉంచినచోట తెల్లని వస్త్రములు ధరించిన ఇద్దరు దేవదూతలు కూర్చొనియుండిరి. "అమ్మా! నీవు ఎందుకు ఏడ్చుచున్నావు?" అని ఆదూతలు ఆమెను అడిగిరి. "వారు నా ప్రభువును తీసుకొనివెళ్ళినారు, వారు ఎక్కడ ఆయనను ఉంచిరో అది నాకు తెలియకున్నది." అని మరియ చెప్పింది. తరువాత మరియ వెనుకకు తిరుగగా యేసు అక్కడ నిలువబడి యున్నాడు, కాని ఆయన యేసు అని ఆమె గుర్తించలేదు.

"అమ్మా! నీవెందుకు ఏడ్చుచున్నావు? ఎవరికొరకు వెదకుచున్నావు?" అని యేసు అడిగినాడు. ఆయన తోటమాలి అనుకొని మరియ - "అయ్యా! నీవు ఆయనను తీసికొని పోయినయెడల ఆయనను ఎక్కడ ఉంచితివో నాతో చెప్పుము. నేను వెళ్ళి తెచ్చుకొందును." అని అడిగెను. యేసు ఆమెను చూచి "మరియా!" అనెను. ఆమె యేసువైపు తిరిగి "బోధకుడా!" అని బిగ్గరగా అనెను. ఇప్పుడు ఆమె తాను యేసుతో మాట్లాడుచున్నాని గుర్తెరిగెను.

యేసు సమాధిలోనుండి తిరిగి లేచుట ఏమి తెలియచేయుచున్నది? ఆయన దేవుడని, మన పాపములు క్షమించబడినవని, మరియు చివరి దినమును మన దేహములను కూడా ఆయన తిరిగి లేవుతాడని మనకు తెలియుచున్నది. దీనినే మనము 'ఈస్టర్' అని పిలుచుచున్నాము.

ప్రార్థన

ప్రియమైన యేసూ! నీవు సజీవుడవైనావు అనే ఈస్టర్ పండుగయొక్క అర్థమును మాకు వివరించినందులకు వందనములు. నీవు సజీవుడవు, నిన్ను నమ్మినవారందరు కూడా యుగయుగములకు సజీవులు. ఆమెన్!

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

యోహాను 11:25,26

అందుకు యేసు-"పునరుత్థానమును జీవమును నేనే; నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రతుకును. బ్రదికి నాయందు విశ్వాసముంచు ప్రతివాడు ఎన్నటికిని చనిపోడు."

# ఎలుగుబంటి



చలికాలము వచ్చినప్పుడు, ఎలుగుబంటి తన గుహాలోనికి వెళ్ళి చలికాలము గడచి పోయి వసంతకాలము వచ్చేంతవరకు గాఢనిద్ర పోవును. ఆ దశలో దానిని మనము చూస్తే అది నీరసించి ఒక దినమున ఖచ్చితముగా చనిపోవునని భావించెదము కాని, అది మేల్కొని తన గుహాలోనుండి వెలుపలకు వచ్చును.

ఈస్టరు దినమందు యేసు అనుచరులు కూడా సమాధిలో మరణించియున్న యేసును కనుగొనగలమని అనుకొన్నారు కాని, సమాధి ఖాళీగా ఉండుటయు మరియు యేసు సజీవుడుగా తిరిగి లేచెనని వారికి తెలుపబడెను.



## యోహాను 11:25-27

[25]యేసు, "బ్రతికించే వాణ్ణి, బ్రతుకును నేనే.
నన్ను నమ్మినవాడు చనిపోయినా జీవిస్తాడు. [26]జీవి
స్తున్నవాడు నన్ను విశ్వసిస్తే ఎన్నటికి మరణించడు.
ఇది నీవు నమ్ముతున్నావా?" అని అడిగాడు.
[27]ఆమె, "నమ్ముతున్నాను ప్రభూ! మీరు క్రీస్తు
అని, ఈ ప్రపంచంలోకి వచ్చిన దేవుని కూమారుడవని
నమ్ముతున్నాను" అని అన్నది.



Translated by CLCI Bible College - Nidubrolu